నక్షత్రకుడు

శ్రీమతి వెంపటి జానకీపురుషోత్తము గారు

(ఆంగ్లము నుండి అనువదింపబడిన చిన్న కథ)

పాలేరువాళ్లు ఇరువురు పెద్దఅడవిలోంచి వాళ్లింట్లకు పోతున్నారు. శీతాకాలమవడంచేత మంచు ఒత్తుగా కురుస్తోంది. చెట్లకొమ్మలనిండా, ఆకులనిండా, గుట్టలనిండా మంచుదట్టముగా ఉంది. ఆచలిలో ఆఅడవిజంతువులకుకూడా ఏమిచేయవలెనో తోచలేదు. తోడేళ్లు, నక్కలు, గోరువంకలు, గుడ్లగూబలు, తేనెపిట్టలు, కుందేళ్లు, ఉడుతలు వేటివిలయములలో అవి వెచ్చగా దాక్కుని మాట్లాడుకుంటున్నాయి. ఈయిద్దరు పాలేళ్లు వణుకుతూపోతున్నారు. మంచుతో తడిసి ముద్దయి, పడుతూ లేస్తూ, అప్పుడప్పుడు త్రోవతప్పుతూ, తిరిగికనుక్కుంటూ, దేవుణ్ణిప్రార్థిస్తూ ఎట్టకేలకు అడవిలోనుంచి బయటపడ్డారు. దూరాన లోయలోఉన్న వారి గ్రామము గోచరించింది. ఈవిధంగా సురక్షితంగా దరిచేరినందుకు సంతోషితస్వాంతులైనారు. వారిచుట్టూ వున్న భూమి ఒకపెద్ద రజితపుష్పమల్లే కనుపించింది.

వారిబీదతనమును స్మరణకుతెచ్చుకోవడంవల్ల వారి సంతసమంతా విచారంగా మారిపోయింది. "ఎందుకొచ్చినబ్రతుకు యిదంతా. డబ్బులేకదే జీవించిలాభంలేదు. ఈఅడవిలోఉండగా మంచుబాధతోనైనా, లేక ఏవన్యమృగములవల్లనైనా చంపబడినట్లయితే ఎంతోబాగుంటుంది." అన్నాడు ఒకడు.

"నీవుచెప్పిందినిజమేగాని ఈదిక్కుమాలిన కలియుగప్రపంచకంలో న్యాయమెక్కడ? కొందఱు భాగ్యవంతులుగాను, మఱికొందఱు బీదవారుగాను ఉంటారు. అన్యాయంతప్ప మరియొకటిలేదు జగత్తులో. దుఃఖంమాత్రం అందరికీసమానం" అన్నాడు రెండోవాడు.

వారిట్లా తర్జనభర్జనపడుతూఉండగా ఒకవింతవిషయంజరిగింది. ఆకాశంనుండి ప్రకాశవంతమైననక్షత్ర మొకటి జారి పొదలమాటుననిలచిపోయింది. అదిచూడడంతోడనే "ఎవరుకనుక్కుంటే వారిదేబంగారం" అంటూ యిద్దరూ పరుగెత్తేరు.

ఇద్దరిలోఒకడు త్వరితముగాపరుగెత్తి పొదదగ్గరకుచేరినాడు. చూచేసరికి నిజంగా బంగారపువస్తువు ఒకటి తెల్లనిమంచుమీద మెరుస్తోంది. ఆతురతతో దాన్ని ముట్టుకున్నాడు. నక్షత్రములతో మెరమెరలాడుతూ వున్న బంగారపువస్త్రం వుండగాచుట్టబడివున్నది. సంతోషముతో స్నేహితుణ్ణి కేకవేశాడు. అందులోవున్న బంగారంఅంతా యిద్దరూ భాగములుపంచుకోవచ్చునని కుతూహలముతో మూటవిప్పినాడు. కాని పాపం దురదృష్టవంతులు. అందులో బంగారంలేదూ, వెండీలేదూ, మఱిఏవిధమైనసొత్తూలేదూ; ఒకచిన్న పిల్లవాడు నిద్రపోతూఉన్నాడు.

"మన ఆశలన్నీ ఇట్లా భస్మమైపోతాయని అనుకోలేదు. ఈశిశువువలన మనకేమిలాభం? మనకున్న సంతానమునకే జీవనోపాధి జరిగేవిధం కనపడదములేదు. దీనినికూడా తీసుకొనిపోయి యెక్కడ భరించడం? ఇక్కడేవిడిచిపోదాం పద" అన్నాడు ఒకడు. అదివిని రెండవవాడు చెప్పినాడు. "తప్పు: తప్పు. చూసిచూసి ఈపసిపాపను ఇక్కడనెట్లా వదిలివేయగలము? నాశనమైపోదూ మరి? నేనూ నీఅంతబీదవాణ్ణి అయినా, నాకూ పెద్దసంసారమున్నా నేను ఈశిశువును ఇంటికితీసుకుపోతాను. నాభార్య శ్రద్ధపుచ్చుకుంటుంది" అంటూ ఆవస్త్రం శిశువుచుట్టూచుట్టి మెల్లిగాఎత్తుకొని కొండదిగుతూ ఇంటివైపు బయలుదేరేడు. స్నేహితుడు ఇతని తెలివితక్కువతనమునుగూర్చి గేలిచేశాడు. త్వరలో వారు ఊరుచేరేరు. అప్పుడూ రెండవ పాలేరు "నీవు పిల్లనితీసుకున్నావుగదా, నాకావస్త్రమియ్యి. ఇద్దరికీ భాగంఉండిగదా." అన్నాడు.

"అదేమిటి? ఆవస్త్రము నీకీ కాదు, నాకీ కాదు. ఆశిశువుది." అనిజవాబుచెప్పి అతడు గృహోన్ముఖుడైనాడు. భార్య తలుపుతెరచి ఆహ్వానించింది. అతను వెంటనేఆమెతో ఆతారాశిశువునుగూర్చి చెప్పేడు.

ఆమెకు కోపంవచ్చింది. "నీకేమన్నా మతిపోయిందా ఏమిటి? ఉన్నవారుచాలకనా మరొకర్ని పట్టుకొచ్చావు? ఎట్లాపెంచడం?" అనిగర్జించింది. "అట్లాఅనవద్దు. ఈశిశువు నక్షత్రములోనుంచిజన్మించినవాడు. మనకు శుభముచేకూర్చును." అతడు చెప్పేమాటలు ఆమె వినిపించుకోలేదు. "అవ్యక్తపుపనులు ఇట్లాగే చేయడం, నాప్రాణాలుతీయడం. మనలనురక్షించేవారులేరుగాని ఈపిల్లలనుగూడానా? ఎట్లా? తానుదూర సందు లేదుగాని మెడకొకడోలు అన్నట్లుంది."

"ఎందుకట్లా విసుక్కుంటావు. నారుపోసినవాడే నీరుపోస్తాడని తెలీదూ?"

"నీరులేక అప్పుడప్పుడు కొంతనారు కృశించిపోతూఉండదూ?"

అతడేమీమారుచెప్పలేక ఆగృహద్వారాళిమీదే శిలాప్రతిమవల్లేనిల్చున్నాడు. తలుపుతెరచివుండడంచేత చలిగాలి రివ్వునవచ్చి ఆమెనుకంపింపజేసింది. చలికి ఓర్వలేక "పాడుగాలిరాకుండా తలుపువేస్తూ" అన్నది.

"కఠినహృదయంగలవారిని చలిగాలి ఏమిచేస్తుంది?" అని నెమ్మదిగా అన్నాడు.

ఆమె మారుచెప్పకుండా పెడమొఖముగాతిరిగి గ్రుడ్లల్లోకి నీరుతెచ్చుకుంది. వెంటనే పాలేరు లోపలికి వెళ్లి ఆపసిపాపని ఆమెచేతుల్లో ఉంచేడు. సంతోషంగా అందుకొని ముద్దాడింది. పిల్లవానిని చుట్టివున్న కాంచనవస్త్రమును, వానిమెడలోని మణిహారమునుతీసి పెద్దపెట్టెలో జాగ్రత్తచేశారు.

అప్పటినుంచీ ఆపిల్లవాడు వారింట్లోనే పెరుగుతూ వారిపిల్లలతో భోజనక్రీడాదులుజరుపుతూ ఆనందంగా ఉన్నాడు. వారందరూ ఆపిల్లవానిని నక్షత్రకుడు అని ముద్దుగాపిలుస్తూఉండేవారు. అట్లా నివసిస్తూ ఆఏటికాఏడు ఎక్కువసౌందర్యవంతుడుగా పెరుగుతూఉన్నాడు. అదిచూచి ఊరివారంతాయాశ్చర్యాన్వితులైనారు. ఎందుచేతనంటే వారందరూ నల్లగానూ, వికృతరూపులుగానూఉండేవారు. నక్షత్రకుడు పచ్చగానూ, అందముగానూ కనపడేవాడు. అతనిశరీరం చామంతిపువ్వల్లేనూ, కర్లుకలువపువ్వల్లేనూ, పెదవులుగులాబిపువ్వల్లేనూ, జుట్టు జూకామల్లెల్లేనూ ఉండేవి.

కాని అతనిఅందమే అతనికిశత్రువై హానిచేసింది. గర్వము, అహంభావము, నీచత్వము అతన్ని ఆవరించినాయి. పాలేరుపిల్లలనూ, తక్కినగ్రామస్తులబాలురనూ హీనజాతివారని హాస్యముచేస్తూ తాను నక్షత్రమునుండి ఉద్భవించడముచేత గౌరవపాత్రుడని చాటిస్తూ, వారిమీద అధికారంచెలాయిస్తూ ఉండేవాడు. బీదవారంటేనూ, గ్రుడ్డివారంటేనూ, కుంటివారంటేనూ ఏవిధమైన ఆదరణాచూపకుండా వారిమీద రాళ్లు రువ్వుతూ పిడికెడేనా బిచ్చంపెట్టకుండా ఊరివెలుపలికి పారదోలుతూ ఉండేవాడు. అందుచేత ఆఊరికెవరూ బిచ్చగాండ్రు ముష్టికిపోయేవారుకారు. ఇదేకాక కురూపులను, అంధహీనులను, దురదృష్టవంతులను పరిహసించేవాడు. తనుమాత్రం తనసౌందర్యప్రతిభనుచూసి అమితానందభరితుడయ్యేవాడు. వసంతకాలంలో పూలచెట్లఛాయలలోవిహరిస్తూ నిర్మలకాసారసలిలదర్పణములో తనప్రతిబింబమునుచూసి ఉప్పొంగిపోయేవాడు.

అప్పుడప్పుడు పాలేరు, అతనిభార్య నక్షత్రకుని దగ్గరకుతీసి "ఎందుకిట్లా సంచరిస్తావు? నిర్దయుడవై అందరినీ ఎందుకు హేళనచేసిహింసిస్తావు? నిన్ను మేము అట్లాగే పెంచుతున్నామా?" అనిమందలిస్తూఉండేవారు.

ఇంటిప్రక్కన గుడిపూజారి పిల్చి "జీవహింసచేయరాదు. 'ఆత్మవత్సర్వభూతాని' అన్నారు పెద్దలు. అడవిలోతిరిగే పక్షులు, ఊళ్లోతిరిగే జంతువులు, నీచుట్టూసంచరించే ప్రజలు అందరూ దయామయులే. దయాపాత్రులే. ఏప్రాణినీ నీసంతోషముకోసం బాధించకూడదు. గ్రుడ్డిపురుగునిపీడించినా దేవునికి అపరాధము చేసినట్లే. ప్రపంచమంతా ప్రేమస్వరూపం. అందులో క్రూరత్వమునకు ఎప్పుడూ ఎక్కడాతావులేదు"

అని హితబోధ చేస్తూఉండేవాడు. కాని నక్షత్రకునికి ఇవి ఏమీ తలకెక్కినవికావు. అతని ప్రవర్తన యించుకైనా మార్పు చేసుకోలేదు. యథాప్రకారముగా తోడిబాలురందరినీ ఆజ్ఞాపిస్తూఉండేవాడు. అతను అందగాడవడంచేతనూ, నాట్యగాడవడంచేతనూ, పిల్లనగ్రోవి ఊదగలవాడవడముచేతనూ వారు నక్షత్రకుని అనుసరిస్తూఉండేవారు. ఎక్కడికికితీసుకువెళ్లినా వెళ్లేవారు. ఏమిచెప్పినా చేసేవారు. అతను వాడిముల్లుతో ఉడుతలకళ్లుపొడిచినా నవ్వేవారు. కుంటివాడిమీద రాళ్లురువ్వినా సంతోషించేవారు. ఇట్లాత్వరలో అతనివలెనే పాషాణహృదయులైనారు అందరు. 'సహవాసదోషాగుణాభవంతు' యని సామెత.

ఒకనాడా ఊరికి ఒకముసలి ముష్టిమనిషివచ్చింది. ఆమెయొక్క దుస్తులన్నీ చింపులుచింపులుగా చిరిగిపోయినాయి. ప్రయాణబాధచేత కాళ్లుబ్రద్దలై నెత్తురుకారుతోంది. ఆయాసముతీర్చుకోడానికి వటవృక్షచెట్టుక్రిందకూర్చుంది. ఇదిచూసి నక్షత్రకుడు స్నేహితులతో "అదిగో, ఆచెట్టుక్రింద ముసిలిమనిషికూర్చుంది. తన అందవికారముచేతను, అసహ్యతవేషను ఆచక్కనిచెట్టుఅందంకూడా పాడుచేస్తోంది." అనిఆమెదగ్గరగాపోయి తిడుతూ రాళ్లువిసిరేడు. ఆమెమెదలకుండా అతనివంక చూస్తూ కూర్చున్నది. ఇదంతా ప్రక్కనపొలములో పనిచేస్తున్న పాలేరు కనిపెట్టి పరుగెత్తుకొనివచ్చి "ఎందుకు, నక్షత్రకుడా! అకారణంగా ఆముసలిదానిని బాధిస్తావు? ఆమె నీకేమైనా అపకారంచేసిందా? నిన్నేమైనా తూలనాడిందా? బొత్తిగా బుద్ధిహీనుడవు అవుతున్నావు." అని గట్టిగామందలించేడు.

నక్షత్రకుడు ఆగ్రహముపొందేడు. ముఖమంతా యెర్రబాతింది. "నీవురెవరు నన్నుఆజ్ఞపెట్టడానికి? నీ దుకుననుకున్నావా, నీవుచెప్పినట్లుచెయ్యడానికి?" అని నిర్భయముగా బదులుచెప్పేడు.

"నీవుచెప్పింది యదార్థమే. నీవునాకొమారుడవుకావు. కాని యడవిలో నిస్సహాయుడవై నాకుదొరకినప్పుడు కరుణించి జాలితోతీసుకువచ్చి పెంచుతున్నాను."

ఈమాటలువినగానే ఆముసలిది పెద్దకేకపెట్టి మూర్ఛపోయింది. పాలేరు ఆమెనట్లాగే తనయింటికి గొంపోయి శైత్యోపచారములుచేశాడు. స్పృహకలిగినతరువాత ఆమెకు అన్నపానాదులుఅందిచ్చింది పాలేరు భార్య. కాని ఆమె అవియేమీ స్వీకరింపకుండా పాలేరుతో "ఆపిల్లవాడు అడవిలోదొరికినాడనేనా చెప్పినావు? ఇప్పటికి పదిఏండ్లుకాలేదా?" అని ప్రశ్నించింది.

"అవును. అడవిలోనేదొరికినాడు పిల్లవాడు. సరిగా పదిఏండ్లయినదిప్పటికి" అని బదులుచెప్పేడు.

"అప్పుడు వానిమెడలో మణిహారం, వానిచుట్టూబంగారపువస్త్రము ఉన్నదికాదూ?" అన్నది.

"అవును, వాస్తవంగా అవేవున్నాయి" అనిఅంటూ వాటినితీసి చూపించేడు.

వాటినిచూడడంతోనే ముసలిదివెక్కి వెక్కిఏడుస్తూ "వీడే, నాయనా! నాకొడుకు. అడవిలోతప్పిపోయినాడు. అప్పటినుంచీ నేనువాడికోసరం ప్రపంచకమంతా వెతుకుతున్నాను. ఒకమారు వాణ్ణి పిలిపిస్తూ" అవేడుకొన్నది.

పాలేరు బయటికివచ్చి నక్షత్రకుణ్ణి పిల్చి "లోపలికిపో. నీతల్లి వచ్చింది చూతువుగాని" అన్నాడు.

అమితాశ్చర్యంతోనూ, ఆనందపారవశ్యముతోనూ లోపలికి గంతువేశాడు నక్షత్రకుడు.

ఎదురుగా ఆముసలిదితప్పఎవరూలేరు. నక్షత్రకుడు ఇల్లంతావెదకి "ఎక్కడ? నాతల్లిఎక్కడ? ఇక్కడయీపాడుముసిలిదితప్ప ఎవరూలేరే?" అన్నాడు కోపంతో.

"నాయనా! నేనే నీతల్లిని అన్నది" దీనంగా.

"నీవా నాతల్లివి? పిచ్చియెక్కినదా ఏమిటి? చింపిరిబట్టలతో, చింపిరితలతో, ముసిలిరూపుతోనున్న నీవా నాతల్లివి? ఇక్కడనుంచి కదలిపో."

"కాదు, నాయనా! నీవే నాచిన్నిపిల్లవాడివి. అడవిలోకన్నాను. దుర్మార్గులు, దొంగలు అపహరించి అరణ్యములోవిడిచేశారు. కాని నిన్నుయిప్పుడు గుర్తుపట్టగలిగేను. నీయొక్క బంగారువస్త్రమును, మణిహారముగూడా ఆనవాలుపట్టినాను; కనికరించి నాదగ్గరకురా. నీకోసం యెంతదూరమో తిరిగివచ్చేను. నాదగ్గరకిరా, పుత్రా!" అని వేడుకొన్నది.

కాని నక్షత్రకుడు కదలకుండా, తనలోకి ఆమెవాక్యములు జొరబడకుండా హృదయకవాటమును బిగించుచున్నాడు......ఆమె అశ్రుధారల కంతులేదు.

కొంతసేపైన తర్వాత నక్షత్రకుడు "నిజంగా ఒకవేళ నీవు నాతల్లివైతే యీ ఛిద్రసౌభాగ్యంతో ఇక్కడకు రాకుండా ఉండవలసింది. నేనేమో నక్షత్రకొమారుణ్ణి అని అనుకుంటున్నారు యిక్కడివారంతా. అట్లాగాక నీవంటి భిక్షుకురాలిపిల్లవాడని తెలుస్తే నాపరువుమర్యాదలు యేమైనా ఉంటాయా? కాబట్టి బాగుచేయకుండా యీ క్షణమే వదలిపో" అని కఠినంగా పల్కెను.

"అయ్యో! పుత్రకా! పోయేముందు చిన్నముద్దుఅయినా యియ్యవా? నీకొరకెంతో కష్టపడ్డాను." అన్నది జాలిగా.

"ఛీ, ఛీ. చూడబడటానికేనా తగవు. అంతరోతపుట్టిస్తున్నావు. నీకన్నా పామూ, కప్పా నయం." అన్నాడు... అతని క్రూరత్వమునకు అదుపులేకపోయింది.

చేసేదేమీలేక ఆముసిలిది దుఃఖిస్తూ అడవిలోకి వెళ్లిపోయింది. ఆమె పోగానే నక్షత్రకుడు సంతోషములో గంతులువేస్తూ ఆడుకోడానికి పరుగెత్తేడు.

అతడు దగ్గరకు రాగానే తోడిబాలురు "ఎందుకింత అసహ్యంగా పాముమోస్తరు, కప్పమోస్తరు ఉన్నావు. మమ్ములని అంటబోకు. ఇక్కడనుంచివెళ్లిపో. నిన్నుచూడలేము. నీతో ఆడుకొనలేము." అని తోటలోనుంచి తరిమివేశారు.

నక్షత్రకుడు విస్మయంచెందేడు. "ఎందుకు నన్నిట్లా అసహ్యించుకుంటారో తెలియడంలేదు. నూతిదగ్గరకుపోయి ఒకమారు నారూపుచూచుకుంటా" అని అనుకున్నాడు. జలములో చూసేసరికి ముఖంఅంతా కప్పవలెముడుచుకుపోయి, శరీరంఅంతా పాముశరీరమువలెగీతలుపడి కనుపించింది. నేలమీదకూలి "ఇదంతా నాపాపపరిపక్వం. నా మాతృద్రోహఫలితం. నాసౌందర్యగర్వదండన. వెంటనేపోయి లోకమంతా వెదకియైనా నాతల్లిని కనుగొంటాను" అని రోదనచేశాడు.

ఈస్థితిలో పాలేరుకూతురు చిన్నపిల్ల వచ్చి అతనిచెయ్యిపట్టుకొని "ఎందుకు విలపిస్తావు? మాతోనే ఉండు. నిన్నుచూసి వెక్కిరింపములే" అన్నది నవ్వుతూ.

"పాపాత్ముణ్ని, తల్లియందుచూపిన ద్వేషభావమునకు, అసహ్యతకు నేనిట్లా శిక్షింపబడ్డాను. కాబట్టి నేను పోయి ఆమెను వెదకి క్షమాపణవేడుకోవలెను. అంతవరకు శాంతిఉండదు." అంటూ ఆగకుండా అరణ్యములోకి పరుగెత్తిపోయినాడు. పోయిపోయి, 'అమ్మా! అమ్మా!' అంటూ రోజంతా తిరిగేడు. కాని లాభంలేకపోయింది. తుదకు విసుగుచెంది రాత్రి గడ్డిమీద విశ్రమించేడు. తనకు ఇదివరకుచేసిన అపకారమునుజ్ఞప్తికి తెచ్చుకొని జంతువులు, పక్షులు అతన్నుంచి దూరంగా తొలగిపోయినాయి. కప్ప, పాము మాత్రం ఒకమారు తొంగిచూసినై.

ఉదయం అయినతర్వాత లేచి తిరిగీ అన్వేషణ ప్రారంభించేడు. కలుసుకొనినవానినన్నిటిని ప్రశ్నించేడు. ఉడుతతో అన్నాడు "నాతల్లిని చూశావా?" అని.

"నాకళ్లు పొడిచేశావుగా, నాకేంతెలుస్తుంది?" అని అది జవాబుచెప్పింది.



'తాతగారికి మళ్లీ పెళ్లి అయింది'

[తన మొదటిపెళ్లాము కూతురు, కూతురుకొడుకు కుడిప్రక్కను; తన ముసలి రూపుచూచి మూతిముక్కు ముడుచుకొన్న పెళ్లికూతురు, పెళ్లికూతురుతల్లి, తమ్ముడు ఎడమప్రక్కను ఉండ పెళ్లికొడుకైన తాతగారు తన తొస్సినోటిమందహాసము కెమేరాకెత్తించినాడు.]



'పడమటిగాలి'

[వేషభాషల్లో తాను దొరఅయినాడు. కోరికోరి హూణవిద్యబాగా నేర్చి పడమటిగాలిచే ఆవరింపబడిన యువతిని వివాహము చేసికొన్నాడు. హస్తమలంకరించిన పుస్తకముతో పడకకుర్చీలోపడి ఆవలించుచునుండి అతనింటికి వచ్చేసరికి 'ప్రభువుగారిలా వేళకి యింటికి దయచేస్తారు. పనిచేసేదిరాక నేనుపడే యిబ్బందులు తమకు తెలియవు' అనే స్వాగతవాక్యాలు చదువుతుంది హూణవిద్యాధికురాలైన భార్య. నెత్తిమీది టోపీతీసి చేత్తోపట్టుకుని నల్లదొరగారు ఏదోఆలోచిస్తారు.]

పాలపిట్టని అడిగాడు. "నీవు చాలాదూరం యెగిరి చాలాప్రదేశములుచూస్తావుగా, నాతల్లిని యెక్కడేనా చూశావా?"

"నా రెక్కలు విరిచేశావుగా. నే నెట్లా యెగురుతానను కుంటావు?" అన్నదిపాలపిట్ట.

కొండచీమను ప్రశ్నించేడు "నాతల్లి యెక్కడుందో చెపుతావా" అని. "ఎందుకూ, నాతల్లినిచంపావుగా, చాలదూ? నీతల్లినిగూడా చంపుతావా?" అంటూ పారిపోయింది.

నక్షత్రకుడికి గుండెచెదిరి పోయింది. పశ్చాత్తాపము దహించివేసింది. విలపించుకొని తానుఇదివరకుచేసిన పాపకార్యములకు మన్నింపవలసినదని యీశ్వరుని వేడుకొంటూ నడిచిపోయినాడు. మూడోరోజున అరణ్యమంతా దాటి అవతలనున్న బయలు చేరేడు.

అదిదాటి గ్రామములోనుంచి పోతూఉండగా పిల్లలు హేళనచేసి రాళ్లు రువ్వేరు. అందరూ వాణ్ణి తమ అరుగులమీదేనా కూర్చోనియ్యలేదు. అంత రోతపుట్టిస్తూ కనపడ్డాడు. దయాదాక్షిణ్యములేకుండా అందరూ తరిమేశారు అతన్ని.

ఇట్లు మూడుసంవత్సరములు అహోరాత్రములు, 'తల్లీ!' 'తల్లీ!' అని కలవరిస్తూ పరిభ్రమించేడు. అప్పుడప్పుడు ఆమె కనపడినట్టుగా పరుగెత్తికాళ్లకు దెబ్బలు తగిలించుకొనేవాడు... ఈ మూడుసంవత్సరములు లోకమంతా తిరిగినా అతనికి దయాదానములు ప్రాప్తించినవికావు. తనయొక్క పూర్వచేష్టలు తలపుకు వచ్చేవి. ఆవిధంగా తిరిగితిరిగి ఒకనాటిసాయంకాలం ఒకానొక నదియొడ్డున పెద్దప్రాకారములతో కట్టబడిన పట్టణముదగ్గరకు చేరేడు. కాని ఘహరావాండ్రు వానిని లోపలికి పోనీక "నీకిక్కడ యేమిపని పో" అని మోటుగా పల్కినారు.

"నాతల్లికోసరం వెదుకుతున్నాను. ఆమె యీ పట్టణములో ఉన్నదేమో చూస్తాను. దయచేసినన్ను లోనికిపోనీండు" అని దీనంగా బతిమాలుకున్నాడు.

అందుకు వారు నవ్వి నిజంగా "నీతల్లి నిన్నుచూస్తే అసహ్యించుకుంటుంది. బురదలో కప్పకన్నా, పొదలలో పాముకన్నా రోతపుట్టిస్తున్నావు. నీతల్లి యిక్కడలేదు. పో" అని బల్లెములతో పొడిచి తరిమివేశారు.

ఈ సమయంలో గిల్టు దుస్తులు వేసుకున్న అధికారివచ్చి "వాణ్ణి తరిమివేయకండి, బానిసగా అమ్మి ఒక బుడ్డి సారాయి తెచ్చుకుందాము" అని నక్షత్రకుణ్ణిపట్టుకుని త్రోవనుపోయే ముసిలికి విక్రుతాకారపువర్తకునికి విక్రయించేడు.

ఆ వర్తకుడు నక్షత్రకుణ్ణి చెయ్యిపట్టుకొని పట్నంలోకి తీసుకువెళ్లి నాడు.

చాలావీధులగుండాపోయి ఒకద్వారమువద్ద ఆగినారు. ద్వారంప్రక్కగా పెద్దదానిమ్మచెట్టు వికసించి ఉన్నది.

ఆముసలివాడు దంతపుతాళంచెవితో తలుపుతీశాడు. అయిదు యిత్తడిమెట్లమీదినుంచి లోపలికిదిగేరు. అక్కడ పెద్దతోటఉన్నది. అప్పుడు ముసలివాడు పట్టుబట్టఒకటితీసి నక్షత్రకునికళ్లకు గంతగాకట్టి తనముందు తోలుకుని వెళ్లాడు. గంతతీసివేసేసరికి నక్షత్రకుడు తను ఒక చీకటికొట్టులో ఉన్నట్లుగా తెలుసుకొన్నాడు. కొమ్ముతో చేయబడ్డ లాంతరు ఒకటి మాత్రం మూల గ్రుడ్డిగా వెలుగుతోంది.

నక్షత్రకునిముందర కొన్నిమాడినరొట్టెముక్కలు కొద్దిగామురికినీరుపెట్టి 'అదితిని, ఇదిత్రాగు'అన్నాడు.

నక్షత్రకుడు అట్లా చేసినతర్వాత ముసలివాడు కొట్టుతలుపును ఇనుపగొలుసుతో బిగించి వెళ్లేడు.

మరునాడు మాంత్రికుడైన ముసలివాడుతిరిగి నక్షత్రకుని దగ్గఱకువచ్చి అధికారముతో అన్నాడు "ఈ పట్టణము వెలుపలఉన్న అడవిలో మూడుబంగారపుముక్కలుఉన్నాయి. ఒకటితెలుపుది, మరొకటి పసుపుది,

ఇంకొకటి చెయుపుడి. ఈ వేళ నీవు వెళ్లి ఆ తెల్లబంగారపుముక్క తెచ్చిపెట్టు. తీసుకురాలేకపోతే నూరు దెబ్బలు కొడుతాను. త్వరగా వెళ్లు. సూర్యాస్తమయసమయానికి ఈ ద్వారము దగ్గర వేచి ఉంటాను. పొరబాటుపడకుండా తెల్ల ముక్కనే పట్టుకురా. లేకపోతే చెడిపోతావు. నీవు నా బానిసవు. అది జ్ఞాపకం ఉంచుకో" అంటూ నక్షత్రకుని కళ్లు పట్టుగంతతో మూసి ఆయింటిలోనుంచి, తోటలోనుంచి, ఆ అయిదు యిత్తడి మెట్లమీదనుంచి తీసుకువచ్చి వీధిలో విడిచిపెట్టేడు.

నక్షత్రకుడు మెల్లగా నడిచి ఆ మాంత్రికుడు చెప్పిన అడవిదగ్గరకు చేరేడు. బయటినుంచిచూస్తే ఆ అడవి పక్షులతోను, పూలతోను అందంగా ఉన్నట్లు కన్పించింది. నక్షత్రకుడు సంతోషముతో ప్రవేశించేడు. కాని అతడు ఎక్కడ కాలుపెడితే అక్కడ ముళ్లు మొలచి గుచ్చుకొన్నాయి. పల్లేరుకాయలు మొనలతో పొడిచినాయి. నక్షత్రకుడు తహతహపడినాడు. అసలే కాక ఒకరోజంతా తిరిగి వేసారినా ముసలివాడు చెప్పిన తెల్ల బంగారపుముక్క కనపడలేదు. సూర్యాస్తమయసమయమున ఇంటివైపుతిరిగి బయలుదేరేడు. ముందు యేమి వ్రాసిపెట్టి ఉన్నదో అని దుఃఖించేడు.

అడవిచివరకువచ్చేసరికి ప్రక్కపొదలోనుంచి ఆర్తనాదం వినపడ్డది. తన విచారము మరచిపోయి ఆవైపు పరుగెత్తేడు. ఎవరో వేటగాడు పెట్టినబోనులో ఒకకుందేలు చిక్కుకుని అతిదీనంగా చూస్తూఉంది.

నక్షత్రకుడికి దానిమీద దయకలిగింది. "నేను బానిసనయినప్పటికి నీకు స్వాతంత్ర్యము యిస్తాను" అంటూ ఆకుందేలును విడుదలచేశాడు.

కుందేలు సంతోషముతో అతనివంక చూస్తూ "నీవు నాకు స్వాతంత్ర్యంయిచ్చేవు. తిరిగి నీకు నేను ఏమి యిచ్చేది?" అన్నది.

"తెల్లబంగారపుముక్క కోసం వెదుకుతున్నాను. ఎక్కడా కనపడలేదు. దానిని తీసుకునిపోకపోతే నాయజమాని చావకొడుతాడు" అన్నాడు నక్షత్రకుడు.

"నీవు నాతో రా. దానిదగ్గరకు తీసుకొనివెడుతాను. దానిని యెక్కడదాచారో, యెందుకుదాచారో" అని పలికింది.

నక్షత్రకుడు కుందేలుతో వెళ్లేడు. ఒకచోట పెద్దమర్రిచెట్టు కంతలో అతనికి కావలసిన తెల్లబంగారపుముక్క కనపడినది. ఆనందముతో దానిని అందుకుని కుందేలువైపుతిరిగి "నేను నీకుచేసిన కొద్దిసహాయమునకు నీవు నాకు దానికన్న పదిరెట్లు ఉపకారంచేశావు" అని చెప్పేడు.

"దానికేమున్నది? నీవు నాకు చేసినట్లే నేను నీకు చేశాను" అంటూ అదిపరుగెత్తుకుపోయింది. నక్షత్రకుడు పట్టణమువైపు తిరిగేడు.

ఆపట్టణద్వారముదగ్గిర ఒక కుష్ఠరోగి కూర్చున్నాడు. మొఖానికి ముసుకుఉందిగాని చింతనిప్పులవంటి కళ్లు కనపడుతూనే ఉన్నాయి. వాడు నక్షత్రకుని చూచేసరికి ఒగరుస్తూ "డబ్బుయేమన్నాయయ్యా. ఆకలితో దహించుకుపోతున్నాది. ఊరిలోనుంచి నన్ను తరిమివేశారు. ఒక్కరికీ దయలేదు" అని దీనాలాపనగావించేడు.

"అయ్యో, పాపం నాదగ్గిర ఒక బంగారపుముక్క మాత్రమే ఉన్నదే. దానిని తీసుకొనిపోకపోతే నాయజమాని కొడుతాడు. అతని బానిసనికనుక." అన్నాడు నక్షత్రకుడు దయతో.

కాని కుష్ఠరోగి వదలలేదు. దానిని ఇమ్మని ప్రార్థించేడు. నక్షత్రకునికి జాలికలిగి ఆ తెల్లబంగారపుముక్కను యిచ్చేశాడు.

ఇంటికిచేరినతర్వాత మాంత్రికుడు నక్షత్రకునిచూసి "బంగారపుముక్కయేదీ?" అన్నాడు. లేదనిజవాబు యిచ్చేడు నక్షత్రకుడు. అందుచేత మాంత్రికుడు అతనిమీదపడి కొట్టి అన్నపానాదులు యివ్వకుండా చీకటికొట్టులో బంధించేడు.

మరునాడు తిరిగి మాంత్రికుడు నక్షత్రకుడిదగ్గరకువచ్చి "ఈదినము పోయి పసుపుబంగారపుముక్కను తీసుకొనిరా. లేకపోతే మూడువందలదెబ్బలు కొడుతాను" అని బెదరించేడు. నక్షత్రకుడు అడవికివెళ్లి రోజంతా వెదకి బంగారపుముక్క యెక్కడా కనపడకపోవడంచేత ఒకచెట్టుక్రింద కూర్చుని ఏడుపుప్రారంభించేడు. అప్పుడు అక్రిందటిరోజు అతను విడుదలచేసిన కుందేలు అక్కడకువచ్చి "ఎందుకు ఏడుస్తున్నావు? ఈఅడవిలో ఏమి వెదుకుతున్నావు?" అని ప్రశ్నించింది.

"పసుపుబంగారపుముక్కను యజమాని తీసుకురమ్మన్నాడు. లేకపోతే మూడువందలదెబ్బలు కొడుతాన్నాడు. ఆబంగారపుముక్క యెక్కడా కనపడలేదు" అని నక్షత్రకుడు దీనంగాప్రత్యుత్తరమిచ్చేడు.

"నాతోరా" అంటూకుందేలు అడవిలోంచి పరుగెత్తుతూ చెరువుదగ్గరకువచ్చి దాని అడుగుభాగమున ఉన్న పసుపుబంగారపుముక్కను తీసుకువచ్చి అతనికిచ్చింది.

"నీకు నాకృతజ్ఞతను యెట్లాచూపేది? నీవునాకు సహాయముచేయడం రెండవమారు" అని నక్షత్రకుడు చెప్తూఉండగాతే "దానికేంగాని నీవునాయందు ఒకమారు దయచూపినావు." అని అదిపరుగెత్తుకునిపోయింది.

నక్షత్రకుడు ఆబంగారపుముక్కను తన సంచీలోపెట్టుకుని పట్టణానికి బయలుదేరేడు. తిరిగీ ఆకుష్ఠురోగి కనపడి "డబ్బులేమన్నాయయ్య ఆకలికి అసువులుపోతున్నాయి" అని ప్రాధేయపడ్డాడు.

"నాదగ్గిర పసుపుబంగారపుముక్క తప్ప మరియేమీలేదు. అది పట్టుకుపోకపోతే యజమాని చంపుతాడు" అని నక్షత్రకుడుచెప్పినా లాభంలేకపోయింది. జాలిగాబ్రతిమాలే ఆకుష్ఠువానికి నక్షత్రకుడు ఆబంగారపుముక్క యిచ్చేశాడు.

నక్షత్రకుడు మాంత్రికుని యిల్లుచేరేసరికి అతడు 'బంగారపుముక్క యేదీ' అన్నాడు. 'లేదు' అని నక్షత్రకుడు అనేసరికి మాంత్రికుడు అతనిమీదపడి బడితెపూజచేశాడు.

మరునాడు ఉదయం నక్షత్రకునిదగ్గరకు మాంత్రికుడువచ్చి "ఈదినం యెర్రబంగారపుముక్కను పట్టుకురా.నిన్ను వదలివేస్తాను. లేకపోతే నీబొందెలోనుంచి ప్రాణాన్ని లేవగొడుతాను" అని గర్జించేడు.

నక్షత్రకుడు అడవికిచేరి రోజంతావృధాగా వెదకిఖిన్నుడై సాయంత్రం ఒకచెట్టుక్రింద అశ్రువులు రాలుస్తూ కూర్చున్నాడు. ఆసమయముననే కుందేలువచ్చి "విచారింపబోకు నీవు వెదకే యెర్రబంగారపుముక్క నీవెనకఉన్న చెట్టుతొర్రలోఉన్నది" అన్నది.

సంతోషముతో నక్షత్రకుడు "నీవు నాకు సహాయముచేయడం ఇది మూడవతూరి. నేను నీకు యేమి ప్రత్యుపకారం చేసేది" అని అంటూఉండగానే "ఘనమైన ఉపకారం ఒకసారిచేశావు" అని కుందేలు పరుగెత్తుకుపోయింది.

నక్షత్రకుడు ఆయెర్రబంగారపు ముక్కను తీసుకొని పట్టణానికి ప్రయాణమైనాడు. పట్టణప్రాకారము దాకావచ్చేసరికి యథాప్రకారంగా కుష్ఠురోగిఅడ్డుపడి "ఆయెర్రబంగారపుముక్క నాకియ్య" అని వేధించేడు. నక్షత్రకునికి జాలిపుట్టి "నీ అవసరము యెక్కువగా కనిపిస్తోంది తీసుకో" అన్నాడు. కాని నక్షత్రకుని హృదయాకాశం విచారమేఘావృతంగానేఉన్నది.

కాని ఆశ్చర్యమాశ్చర్యము. అతడు సింహద్వారములోనుంచిపట్టణములోప్రవేశిస్తూవుండగా పహరాజవానులు వంగివంగిసలాములుచేస్తూ "మన ప్రభువు యెంతఅందంగావున్నాడు" అనుకున్నారు. మరుక్షణంలో కొందరు జనులు గుంపుగాకూడి అతనివెంట నడుస్తూ "ప్రపంచకములోనికల్లా అందగాడుయితడే" అని కేకవేశారు. ఇదిఅంతాచూచి జనులు తనను గేలిచేయుచున్నారనుకొని అతడు ఖిన్నుడైనాడు. ఇంతలోనే జనసమూహంపెద్దదైనది. వారిమధ్య అతడు త్రోవకనుక్కోలేక పోయి, పోయి రాజమందిరమున్న పెద్దవీధిలోనికి

80

చేరుకున్నాడు. మందిరద్వారము తెరువబడినది. మంత్రులు, మతాచార్లు అతనికి సాష్టాంగనమస్కారములు చేసి "మాప్రభువు నీవే. ఇంతకాలం నీకొరకే వేచివున్నాము. మారాజుకొమారుడవు నీవే" అన్నారు యేకగ్రీవంగా.

నక్షత్రకుడు విస్మయంచెంది "ఇదేమిటి, యిట్లాఅంటారు? నేనేమీరాజుకొడుకుని కాను. నాతల్లిముసలి బిచ్చపుది. అదీగాక ఎందుకు నేను అందగాడనని హేళనచేస్తారు? నాఅందము నాకు తెలుసు."

అప్పుడు బంగారపుదుస్తులుధరించిన ఒకడు "యెందుకు, ప్రభూ! అట్లా అంటారు?" అన్నాడు.

నక్షత్రకుడు తననుతానే పరిశీలనచేసుకున్నాడు. ఒక్కసారిగా మార్పుఅంతా కనపడ్డది. పూర్వపుసౌందర్యము, కోమలత్వము, తిరిగి అతని శరీరంలో పూర్తిగా ప్రవేశించినై.

మరొకమారు మంత్రులు, మతాచార్లు "ఈదినము యీవిధముగా మా ప్రభువు లభించునని మహర్షుల జ్యోతిష్యము చెప్పబడినది. కాబట్టి తడవుచేయక ఈ కిరీటమును స్వీకరించి మాకు రాజువై దయాదాక్షిణ్యములతో మమ్ములను పాలింపవలసినది" అని సవినయముగా విన్నవించుకొన్నారు.

"నీవిక నేనర్హుడను కాను. నాతల్లియందు నేను నిర్దయతో ప్రవర్తించినాను. ఇప్పుడు ఆమెను వెదకి క్షమాపణ వేడుకోవలె. అంతవరకు నాకుచిత్తశాంతికలుగదు. కాబట్టి నన్నుపోనీయండి ఆలస్యంచేయకుండా" అని వేడుకొని వెళ్లిపోవుటకు వెనుకకు తిరిగేసరికి చుట్టూ ఉన్నగుంపులో తన తల్లియైన ముసలిముష్టిది, కుష్ఠురోగి కనపడ్డారు. పట్టజాలనిసంతోషముతో తల్లిదగ్గరకు పరుగెత్తి తన కన్నీటిధారలతో ఆమె పాదములు ప్రక్షాళనముచేశాడు. ఆమె కాళ్లకిమ్రొక్కుతూ "తల్లీ! ఒకప్పుడు గర్వపోతునై నిన్ను దూషించేను. తిరస్కరించేను. ఇప్పుడు నీవిధేయుణ్ణి నన్ను ప్రేమించి, ఆశీర్వదించు" అన్నాడు. కాని ఆమె మాట్లాడలేదు.

విచారంతో నక్షత్రకుడు కుష్ఠురోగి పాదములనుపట్టుకుని "మూడుమారులు నేను నీయెడల దయచూపించాను. నాతల్లిని నాతో మాటలాడమని చెప్పు" అని బ్రతిమాలుకున్నాడు. కాని కుష్ఠురోగి పలుకలేదు.

నక్షత్రకుడు వెక్కి వెక్కి ఏడ్చేడు. "తల్లీ! నీకంటే నాఅనుభవంయెక్కువగాఉన్నది. ఇకసహించలేను. నన్ను క్షమించినానని చెప్పు. తిరిగి అడవిలోకి వెళ్లిపోతాను" అని ప్రాధేయపడ్డాడు. ముసలిముష్టిది, కుష్ఠురోగి అతని శిరముపై చేతులుపెట్టి 'లే' అన్నారు.

నక్షత్రకుడులేచి వారివంక చూశాడు. వారు రాజు, రాణిగా కనపడ్డారు. రాణి రాజునుచూపిస్తూ "నీవు సహాయముచేసిన నీ తండ్రియితడుగో" అన్నది. రాజు రాణినిచూపిస్తూ "నీవుపాదములు పట్టిన తల్లి యిదుగో" అన్నాడు.

తర్వాత వారు పుత్రుణ్ణి దగ్గరకుతీసి శరీరమునువ్వి గట్టిగాముద్దుపెట్టుకున్నారు. అందరును కలిసి రాజమందిరములోపలికి వెళ్ళేరు. తల్లిదండ్రులు నక్షత్రకుని మంచిదుస్తులతో అలంకరించి తలమీద కిరీటముఉంచి నదీతటమున ఉన్న ఆనగరమునకు పట్టాభిషిక్తునిగా చేశారు.

నక్షత్రమహారాజు న్యాయనీతులతో ఆమాంత్రికుని వలసపంపి పాలేరువానికి, భార్యకు, పిల్లలకు అనేక గొప్ప బహుమతులు అందచేశాడు. ఎవ్వరును జీవహింసచేయకూడదని ప్రకటించేడు. 'ఆత్మవత్సర్వభూతాని' అని బోధించేడు.. తను గొప్ప దయామయుడు, దానకర్ణుడుఅయినాడు. బీదలకు అన్నదానము, వస్త్రదానము విరివిగాచేశాడు. సంతుష్టి, సంతోషము దేశములో అన్నివైపులల వ్యాపించినవి.

కాని నక్షత్రకుడుఎక్కువకాలం రాజ్యవైభవాలనుఅనుభవించడానికిప్రాప్తిలేకపోయింది. కర్మపరిపాకం తప్పేదికాదు. అతడు పొందిన ఆవేదన, పడినకష్టములు, అనుభవించిన యిక్కట్లు అతనిజీవితకాలాన్ని త్వరలోనే అంతముచేసినాయి. మూడేళ్లు పూర్తిగానిండకపూర్వమే నక్షత్రకుడు కాలముచేశాడు.